ఇది కాంగ్రెస్ 'పవర్' ప్రాబ్లం

- ఎడాపెడా విద్యుత్తు కోతలు
- ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా!?
- 'ఎక్స్'లో కాంగ్రెస్‌పై కేసీఆర్ విమర్శ
- ఎక్స్ ఖాతా తెరిచిన బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు
- మొదటి రోజే లక్షల వ్యూస్, వేల ఫాలోయర్స్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్రంలో కరెంట్ కోతలపై బీఆర్ఎస్ కేసీఆర్ మండిపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో బస చేసిన కేసీఆర్ ఎడాపెడా కరెంట్ పోతుండటంపై తన ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు మంత్రులు రాష్ట్రంలో కరెంట్ కోతలే లేవని చెప్తున్నారని, కానీ, సహచర పార్టీ నేతలతో కలిసి తాను ఉన్నప్పుడే రెండుసార్లు కరెంట్ పోయిందని, ఇది కాంగ్రెస్ పరిపాలన వైఫల్యం అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలని కోరారు. 'తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్ర విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట కిందట మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయింది. ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంట్ పోవటం లేదని ఉదరగొడుతున్నారు. నాతో పాటు ఉన్న మాజీ శాసనసభ్యులు వారివారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంట్ పోతున్నదని నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పరిపాలన వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి. జై తెలంగాణ' అని కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. కాగా, పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేసీఆర్ 'ఎక్స్(ట్విట్టర్)'లో ఖాతా తెరిచారు.'బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని తొలి ట్వీట్ చేశారు. కేసీఆర్ ఎక్స్ ఖాతా తెరిచిన విషయం తెలియగానే నెటిజన్లు పెద్ద సంఖ్యలో ఆ ఖాతాను ఫాలో అవుతున్నారు. వ్యూస్, లైక్‌లు, ట్వీట్లు, రీట్వీట్లతో హోరెత్తించారు. శనివారం రాత్రి 9 గంటల సమయానికి తొలి ట్వీట్‌ను లక్షా 82 వేల మంది వీక్షించారు.


KCR
@KCRBRSPresident

తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గారు, మరియు మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంటు పోయింది.

ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు.

నాతోపాటు ఉన్న మాజీ శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు.

రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది?

రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి.

జై తెలంగాణ

కేసీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యాఖ్యలు

కాంగ్రెస్ 'కోతలే' కోతలు

- రాష్ట్రంలో ఎడాపెడా కరెంటు తీసేస్తున్న ప్రభుత్వం
- ఒక్క రోజే ముగ్గురు ప్రముఖులకు కోతల ప్రభావం
- అంతర్గత వైరింగ్ లోపమని ఇతరులపైకి సర్కారు నెపం
- స్వయంగా కోతల బారిన పడ్డట్టు పేర్కొన్న కేసీఆర్

ఒకే రోజు మూడు కోతలు (27.04.2024)

1. మహబూబ్‌నగర్‌లోని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తుండగా కరెంటు పోయింది. స్వయంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కరెంటు కోతల బారిన పడ్డారు.

2. కాంగ్రెస్ అధికారిక భవనం గాంధీభవన్‌లో మంత్రి సీతక్క మాట్లాడుతుండగా పవర్‌కట్ అయ్యింది. ఏకంగా అధికార పార్టీ మంత్రే విద్యుత్తు కోతల ప్రభావానికి గురయ్యారు.

3. నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో జరిగిన మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ సమావేశంలో మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతుండగా కరెంటు పోయింది.

హైదరాబాద్/హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ముగ్గురు ప్రముఖులు శనివారం కరెంటు కోతల ప్రభావానికి గురయ్యారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మంత్రి సీతక్క, మాజీమంత్రి మల్లారెడ్డి పాల్గొన్న కార్యక్రమాల్లో పవర్‌కట్ కావటం గమనార్హం. వీరు ప్రముఖులు కాబట్టి విద్యుత్తు కోతల విషయం బయటపడింది. 'తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్ర విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట కిందట మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయింది. ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంట్ పోవటం లేదని ఉదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ శాసనసభ్యులు వారివారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంట్ పోతున్నదని నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పరిపాలన వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి. జై తెలంగాణ' అని కరెంటు కోతల పరిస్థితిపై కేసీఆర్ ట్వీట్ చేశారు.

ఉత్తమ్ ఉత్తమాటే..

రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనేలేవు. ఒక్క నిమిషం కూడా కరెంట్ పోవటం లేదు. కోత లున్నాయన్నది పూర్తిగా అబద్ధం. ఔట్‌డేటెడ్ టెక్నాలజీలో భద్రాద్రి ప్రాజెక్టును చేపట్టారు. ఎంత ఖర్చుఅయినా సరే కరెంట్ కొనుగోలు చేసి 24 గంటల కరెంట్ ఇస్తాం. ఎంత పవర్ డిమాండ్ పెరిగినా కరెంట్ ఇచ్చేందుకు మేం కట్టుబడి ఉన్నాం. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్తు ఉత్పత్తి పెరగలేదు. 7 వేల మెగావాట్ల నుంచి 12 వేల మెగావాట్లకు పెంచామని చెప్పటం అబద్ధం.

– మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పోయినప్పుడల్లా టెక్నికల్ సమస్యేనట..

కరెంటు కోతలపై అంతర్గత వైరింగ్ లోపం అని చెప్తూ ప్రభుత్వం తప్పించుకొంటున్నది. అదిగో కోతలంటూ వీడియోలు బయటికి రాగానే, ఇదిగో వివరణ అంటూ ఓ పత్రిక ప్రకటనను విడుదల చేస్తున్నది. ఏమన్నా అంటే.. తాము కరెంటు కోతలు విధించటం లేదు.. అంతర్గత వైరింగ్ సమస్యేనని చెప్పి చేతులు దులుపుకొంటున్నది. అందుకు గతంలో ఇచ్చిన వివరణలే అందుకు నిదర్శనం.

- ఈ నెల 20న పవర్ మంత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్కకూ కోతల సెగ తగిలింది. స్నేహహస్తం చాచేందుకు హిమాయత్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయానికి వెళ్లిన ఆయనకు కరెంట్ కోతలు స్వాగతం పలికాయి. కరెంట్ కట్‌కావటంతో ఆయన చీకట్లో చర్చలు జరిపారు. దాదాపు 20 నిమిషాలు పాటు ఆయన చీకట్లోనే ఉండాల్సి వచ్చింది. ఆఖరికి అంతర్గత వైరింగ్ లోపమని వివరణ ఇచ్చారు.
- గత మార్చి 31న సీఎం రేవంత్‌రెడ్డి సీనియర్ నేత కేశవరావు ఇంటికి వెళ్లారు. బంజారాహిల్స్‌లోని కేకే నివాసానికి సీఎం వెళ్లిన సమయంలో మూడు సార్లు పవర్ కట్ అయ్యింది. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగలేదని, ఇంటి యజమాని అదనంగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక ఫ్లడ్‌లైటింగ్ కేబుల్ లూజ్ కాంటాక్ట్ కారణంగా లైట్లు ఆన్ అవటం.. ఆఫ్ అయ్యిందని, ఇది వైరింగ్ సమస్యని టీఎస్ఎస్పీడీసీఎల్ చెప్పింది.
- నాంపల్లిలోని జిల్లా క్రిమినల్ కోర్టులోనూ కరెంట్ సమస్య తలెత్తింది. కోర్టులో క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తుండగా, కరెంటు పోయింది. చీకట్లోనే వాదనలు విన్న జడ్జి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీనిపై స్పందించిన టీఎస్ఎస్పీడీసీఎల్ ఎంసీబీ ట్రిప్పింగ్ వల్ల అంతర్గత సమస్య వల్ల అంతరాయం ఏర్పడిందే తప్ప కరెంట్ కోతలు కాదని ప్రకటించింది.

లోడ్ పెరిగినందుకే కోత

మాజీమంత్రి మల్లారెడ్డి సమావేశంలో విద్యుత్తు కోతలపై విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. శనివారం నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఒక హోటల్‌లోని బంకెట్‌హాల్‌లో నిర్వహించారు. వేదికపై మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి మాజీమంత్రి మల్లారెడ్డి మాట్లాడుతుండగా విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీనిపై స్థానిక విద్యుత్తుశాఖ సిబ్బంది ఒకరు స్పందించారు. బంకెట్ హాలుకు విద్యుత్తు సరఫరా అందించే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లోడ్ పెరగటంతో దాన్ని తగ్గించేందుకు ఒక లైన్‌కు విద్యుత్తు సరఫరా నిలిపివేశామని వెల్లడించారు.

కరెంటు పోలేదు: భట్టి

మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేల తో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంటు పోయిందని కేసీఆర్ పేర్కొనటంపై డిప్యూటీ సీఎం, విద్యుత్తుశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. కరెంటు పోయిందన్నది అవాస్తవమని ఒక ప్రకటనలో తెలిపారు. కేసీఆర్ ప్రకటనపై స్పందించి స్థానిక ట్రాన్స్‌కో ఎస్సీని విచారణకు ఆదేశించామని, ఆయన ప్రకటనలో వాస్తవం లేదని నిర్ధారణకు వచ్చినట్టు తెలిపారు. 'శనివారం మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ఇంటికి నిరంతర విద్యుత్తు సరఫరా జరిగింది. కరెంటు కోతలపై శ్రీనివాస్‌గౌడ్ ఇంటి పరిసరాల్లోని ఇంటి యజమానులను మా సిబ్బంది విచారించి ఎటువంటి కోతలు లేవని నిర్ధారించారు. శ్రీనివాస్‌గౌడ్ ఇంటి సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లో నమోదైన రీడింగ్‌లోనూ కరెంటు కోతలు జరగలేదని తేలింది' అని వెల్లడించారు.

దళిత కార్యకర్తను పక్కకెళ్లి టిఫిన్ చేయాలని హుకుం జారీ చేస్తున్న మల్లురవి

ఏయ్.. పక్కకుపో

- దళిత యువకుడిని అవమానించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఆయనో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్.. ఆ పార్టీ తరపున నాగర్‌కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తున్నారు. సాక్షాత్తు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోదరుడు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్సీలకు రిజర్వ్ చేసిన స్థానం నుంచి బరిలో ఉన్న మల్లు రవి ఎన్నికల ప్రచారం కొరకు నాగర్‌కర్నూల్‌కు వెళ్లారు. ఆ సెగ్మెంట్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో టిఫిన్ కోసం ఆగారు. అయితే తనతో అల్పాహారం చేస్తున్న దళిత యువకుడిని.. ఏయ్ పక్కకెళ్లి తిను, నా ముందు కూర్చోవద్దని చెయ్యి చూపిస్తూ అవమానించిన ఘటన సోషల్ మీడియాలో వైరలవుతున్నది. మల్లు రవి హుకుంతో పక్కనున్న నేతలు కూడా అతడిని పక్కకెళ్లు అని సైగ చేశారు. దీంతో షాక్‌కు గురైన దళిత కార్యకర్త ఆయన ముందు నిలబడి టిఫిన్ చేసి వెళ్లిపోయాడు. ఇది ప్రజాపాలన కాదు.. దురహంకార పాలన.. ఇదీ కాంగ్రెస్ పార్టీలో తోటి మనుషులకు ఇచ్చే గౌరవం ఇదేనా..? అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు ఫైరవుతున్నారు.

జిల్లా స్థాయిల్లో యాంటి ర్యాగింగ్ కమిటీలు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఉన్నత విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కలెక్టర్ నేతృత్వంలో జిల్లా స్థాయి యాంటి ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ), రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసింది. మొత్తం 8 మంది సభ్యులు ఉండే కమిటీల్లో కలెక్టర్ చైర్మన్‌గా, అదనపు కలెక్టర్ కార్యదర్శి (మెంబర్ సెక్రటరీ)గా, ఎస్పీ, యూనివర్సిటీ/కాలేజీ/విద్యాసంస్థ అధిపతి, స్థానిక మీడియా ప్రతినిధి, ఎన్జీవో, విద్యార్థి సంఘాలు, స్థానిక పోలీసులు, పరిపాలన విభాగం నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ వేసవి సెలవుల్లో ప్రతిసంస్థలో సన్నాహక సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. జాతీయంగా ర్యాగింగ్ నిరోధక హెల్ప్‌లైన్ 1800 – 180–5522 కాల్ చేయాలని, helpline @ anti ragging.in ఈ మెయిల్‌ను సంప్రదించవచ్చని యూజీసీ సూచించింది.

IN THE DEBTS RECOVERY APPELLATE TRIBUNAL
Regular Appeal No. 141 of 2023
SIDDHI VINAYAK INDUSTRIES
.... APPELANT
VERSUS
CENTRAL BANK OF INDIA & ORS
.... RESPONDENTS
To,
State Bank of India (SBB & J)
101, First Floor, Rajbhavan Road,
Hyderabad – 500082
.... RESPONDENT
NOTICE OF APPEAL
WHEREAS the appellant has filed an appeal under Section 18 of The Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 against you interalia praying for setting aside and/or quashing the Order dated 23rd September 2019 passed by the Learned Presiding Officer, Debts Recovery Tribunal-I, Hyderabad in securitization Application SA No, 98/2019, and vide order dated 1st April 2024 passed by the hon'ble Debts Recovery Appellate Tribunal - Kolkata, the Appellant had been directed to bring to your notice that the matter is coming up next on 6th May 2024.
Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will continue in your absence.
Signature of Officer of Appellant

బీసీల వాటా తేల్చాకే కాంగ్రెస్ ఓట్లడగాలి

- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్

ఖైరతాబాద్, ఏప్రిల్ 27: బీసీల వాటా తేల్చాకే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లడుగాలని ఓయూ ఉద్యమ నేత, బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం 'స్థానిక సంస్థలు–రిజర్వేషన్లు' అన్న అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు పలు హామీలు ఇచ్చిందని తెలిపారు. మొదటి అసెంబ్లీ సమావేశంలోనే బీసీ సభ ప్లాన్ నిధుల మంజూరు, బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు, ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వశాఖ ఏర్పాటు, బీసీ ప్రెస్‌క్లబ్‌లు, ఐక్యతా భవనాలు, స్టడీ సర్కిళ్లు, క్యాంటీన్ల స్థాపన, పాలక మండళ్ల నియామకాలు చేపడుతామని ఆ పార్టీ నేతలు హామీలు ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచారని గుర్తుచేశారు. బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వివిధ బీసీ సంఘాల నేతలు సాయిని నరేందర్, దాసు సురేశ్, సంగెం సూర్యారావు, బత్తుల సిద్ధేశ్వర్లు, సర్దార్ పుటం పురుషోత్తం పటేల్, పాలూరు రామకృష్ణ, కిరణ్‌కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కాంగ్రెస్‌లో చేరికల చిచ్చు

- వివాదమైన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చేరిక
- ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పేడ కొట్టి.. చెప్పల దండ
- చేరికను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు పీసీసీ ప్రకటన

కాంగ్రెస్‌లో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, అనుచరుల చేరికను వ్యతిరేకిస్తూ ఫ్లెక్సీపై పేడ కొడుతున్న మహిళలు

నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ శనివారం కాంగ్రెస్‌లో చేరిన ఘటన పార్టీలో చిచ్చురేపుతున్నది. భార్గవ్ కాంగ్రెస్‌లో చేరేందుకు రెండు నెలలుగా ప్రయత్నిస్తుండగా.. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అడ్డుపడుతున్నారు. సీనియర్ నేత జానారెడ్డి సైతం జోక్యం చేసుకుని సర్దిచెప్పే ప్రయత్నాలు చేసినా క్షేత్రస్థాయిలో ఫలితం లేదు. దీంతో భార్గవ్ తనతోపాటు మరో 12 మంది కౌన్సిలర్లను వెంటపెట్టుకుని శనివారం ఉదయం గాంధీభవన్‌లో పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిక ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం కాగానే.. స్థానికంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ తమ అనుచరులతో భేటీ అయ్యారు. తమ అనుమతి లేకుండా, తమకు సమాచారం ఇవ్వకుండా పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించడంతోపాటు.. ఆయన చేరికను నిలిపివేయకుంటే పార్టీలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇదే సమయంలో భార్గవ్ చేరికను ఉద్దేశించి 'ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గోడలు దూకే నాయకుల్లారా.. ఖబడ్దార్' అంటూ పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలకు చెప్పుల దండలు వేసి పేడతో కొట్టి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఎవరిని చేర్చుకోవాలన్నా స్థానిక నేతలు, కార్యకర్తల అభిప్రాయం మేరకే జరుగాలని డీసీసీ అధ్యక్షుడు పీసీసీ పెద్దలకు స్పష్టం చేశారు. జిల్లా మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, సీనియర్ నేత జానారెడ్డికి తెల్వకుండా పార్టీ పెద్దలు చేరికలను ప్రోత్సహిస్తే సహించేది లేదని చెప్పారు. దీంతో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటన విడుదల చేయక తప్పలేదు. చేరికలను నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. స్థానిక నాయకత్వంతో చర్చించాకే తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ చేరికల లొల్లి నాగార్జునసాగర్, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లో సైతం కొనసాగుతున్నది.

ఎన్నికలు సజావుగా నిర్వహించండి

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని రాష్ట్ర డీజీపీ రవిగుప్తాను కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసి విన్నవించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా భద్రతను పెంచాలని కోరారు. తెలంగాణలో ఎన్నికలు సాఫీగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు డీజీపీకి తెలిపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్సీలు కపిలవాయి దిలీప్‌కుమార్, రాములునాయక్, మాజీ మంత్రి పుష్పలీల, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి, వినోద్‌రెడ్డి, దివ్యవాణి ఉన్నారు.

టాంజానియాలో వరద బీభత్సం... 155 మంది మృతి

న్యూఢిల్లీ : తూర్పు ఆఫ్రికా దేశాలైన టాంజానియా, కెన్యా, బురుండీల్లో కొన్ని రోజుల నుంచి భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ప్రధాన నదులు పొంగి పొర్లుతుండటంతో ప్రజలు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. టాంజానియా ప్రధాన మంత్రి కాసిమ్ మజాలివా మాట్లాడుతూ.. పెను గాలులు, వరదల కారణంగా తమ దేశంలో పలు ప్రాంతాలు, పంటలు, వంతెనలు, రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 155 మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 236 మంది గాయపడ్డారని చెప్పారు.

మరో రైతు ఆత్మహత్య

› మొదటిపేజీ తరువాయి...

ఎండిపోయింది. దీనికితోడు పాపయ్యపల్లిలో మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కౌలు తీసుకుని పత్తి వేయగా సరిపడా దిగుబడి రాలేదు. వ్యవసాయ పనులకు ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. ఇల్లు పూర్తిగా శిథిలావస్థ చేరుకోగా ఇంటి నిర్మాణం కోసం రుణం చేయగా సుమారు రూ.20 లక్షల వరకు అప్పులు అయ్యాయి. వీటిని ఎలా తీర్చాలనే మనోవేదనకు గురైన సత్తయ్య శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగు మందు తాగి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి వెళ్లి సత్తయ్యను కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి మృతిచెందాడు. సత్తయ్యకు భార్య శోభ, కుమారులు అనిల్, హరీశ్, విష్ణు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ పేరు మీద సోషల్ మీడియా ఫేస్‌బుక్‌లో ఖాతా, డీపీ ఫోటోలో వంశీ

ఎన్నికవక ముందే ఎంపీ?

ఫేస్‌బుక్‌లో గడ్డం వంశీకృష్ణ ఎంపీ పేరిట ఖాతా ఓపెన్

కవర్‌ఫొటోలో వంశీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేక్

పెద్దపల్లి, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): ఎన్నికలు జరుగలేదు.. ఫలితాలు వెలువడలేదు. కానీ.. కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పేరు మాత్రం.. సోషల్ మీడియాలో ఎంపీగా చెలామణి అవుతుండటం చర్చనీయాంశమవుతున్నది. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పేరిట ఫేస్‌బుక్‌లో ఫిబ్రవరి 3న 'గడ్డం వంశీకృష్ణ ఎంపీ' అని ఖాతా ఓపెన్ అయి ఉంది. అంతేకాదు.. ఫేస్‌బుక్ డీపీగా గడ్డం వంశీకృష్ణ ఫొటో, కవర్ ఫొటోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తన తండ్రి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఫొటోలు కనిపిస్తున్నాయి. ఈ ఎఫ్‌బీ ఖాతా తెరిచిన సమయానికి గడ్డం వంశీకృష్ణ ఎంపీ అభ్యర్థిత్వం కూడా ఖరారు కాలేదు. వర్క్స్ ఎట్ విశాఖ ఇండస్ట్రీస్, లైవ్స్ ఇన్ హైదరాబాద్ పేరుతో ఫేస్‌బుక్‌లో పోస్టింగ్‌లు చేస్తుండటంపై సొంత పార్టీ నుంచే అభ్యంతరం వ్యక్తమవుతున్నది. దీనిపై నెటిజన్లు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. పలువురు ఆయనకున్న పదవీ వ్యామోహానికి ఇదొక నిదర్శనమంటూ పేర్కొంటున్నారు. ఎన్నికల్లో గెలువకముందే ఆయన వ్యవహారశైలి ఇలా ఉంటే.. గెలిచిన తర్వాత ఎలా ఉంటుందోనని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే.. ఇది ఆయన అధికారిక ఖాతానా? లేక మరెవరైనా కావాలని గడ్డం వంశీకృష్ణ పేరుమీద ఎఫ్‌బీ ఖాతా ఓపెన్ చేశారా? అన్న విషయం తెలియరాలేదు.

సర్కారును కూల్చేందుకు కోమటిరెడ్డి కుట్ర

- 22 మంది ఎమ్మెల్యేలతో వస్తా.. కేసీఆర్‌తో మాట్లాడమన్నడు
- ప్రజల్లో నమ్మకంలేని వ్యక్తి.. ఆయన మాటలు ఎవరు నమ్ముతరు?
- హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సంచలన ఆరోపణలు


కరీంనగర్‌లో మాట్లాడుతున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 27: 'ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుట్ర పన్నిండు. కాంగ్రెస్‌కు చెందిన 22 మంది ఎమ్మెల్యేలు నా దగ్గర ఉన్నరు. కేసీఆర్ సార్‌తో మాట్లాడు. వాళ్లను తీసుకొని వస్తానని నాతో చెప్పిండు' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వెంకటరెడ్డి ప్రజల్లో నమ్మకం కోల్పోయిన వ్యక్తి అని, ఆయన మాటలపై నమ్మకం లేకనే తాను ఈ విషయాన్ని ఇప్పటి వరకు కేసీఆర్‌కు కానీ, కేటీఆర్‌కు కానీ చెప్పలేదని వివరించారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ నివాసంలో కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. వెంకట్‌రెడ్డి ఓ మంత్రిగా కాకుండా మూర్ఖుడిలా మాజీ మంత్రి హరీశ్‌రావుపై మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. నిజంగా మొగోడే అయితే హరీశ్‌రావు రాజీనామా సవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఓ మంత్రిగా కనీస సబ్జెక్టు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వచ్చే ఆగస్టు 15లోగా సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేస్తామంటూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నాడని, సీఎం హామీలపై నమ్మకం లేకనే హరీశ్‌రావు రాజీనామా సవాల్ చేశారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి నిజంగా రుణమాఫీ చేస్తాడని అనుకుంటే హరీశ్‌రావు సవాల్‌ను ఎందుకు స్వీకరించడం లేదని ప్రశ్నించారు. హరీశ్‌రావు రాజీనామా పత్రం పట్టుకొని వస్తే కోమటిరెడ్డి ఇంట్లో కూర్చొని మతిలేని మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఏ ఫార్మాట్‌లో కావాలంటే ఆ ఫార్మాట్‌లో హరీశ్‌రావు నుంచి రాజీనామా లేఖ తీసుకొస్తానని, మరి రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి తమ రాజీనామా లేఖలను కూడా తీసుకురావాలని సవాల్ చేశారు. . టెస్కాబ్ చైర్మన్ కొం డూరి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బండ శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ పాల్గొన్నారు.